క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ ప్రజలకు వరం



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

తలకొండపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణ అని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధి గట్టుఇప్పలపల్లికి చెందిన హర్షవర్ధన్ అనే బాలుడు ఆరోగ్య సమస్యలతో నగరంలోని ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకారాలతో సీఎంఆర్ ఎఫ్ కింద బాలుడికి రూ.32 వేల చెక్కు మంజూరయింది. ఈ మేరకు శుక్రవారం చంద్రశేఖర్ రెడ్డి, గ్రామంలో బాధితుడి తండ్రి రమేష్‌కు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో రాజు, నర్సింహ, గురువయ్య, తిరుపతయ్య, అశోక్, కుమార్, గోపాల్, పాండు, జీవ, వెంకటేశ్, జీవ పాండు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ హాలు నిర్మాణానికి విరాళం



సంఘం సభ్యులకు విరాళం అందజేస్తున్న దాత

కడ్తాల్: నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. శుక్రవారం ఆయన ఆ సంఘం నాయకులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సంఘం కమిటీ హాలు నిర్మాణానికి, రూ.50 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య, రాజు, వెంకటేశ్, లక్ష్మణ్, శ్రీను, శివ, ధోని, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండల పరిధి చుక్కాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలు కొప్పు కిష్టమ్మ ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రియల్టర్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, వైద్య ఖర్చుల నిమిత్తం.. శుక్రవారం కార్మికురాలికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిమెట్ల నిర్మాణానికి శంకుస్థాపన



పూజా కార్యక్రమంలో దాతలు తదితరులు

యాచారం: మండల పరిధి మొండిగౌరెల్లి గ్రామంలో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ గుడిమెట్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన పొరెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థం ఆమె చిన్న కూతురు మొయినాబాద్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సరిత మహేందర్‌రెడ్డి దంపతులు మెట్ల నిర్మాణానికి రూ.10,00,116లక్షల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమం అనంతరం నృసింహుడిని దర్శించుకున్నారు. త్వరలో మెట్ల నిర్మాణం పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు. గ్రామస్తులు చెన్నకేశవరెడ్డి, యాదగిరిరెడ్డి, వీరబొమ్మల శ్రీనువాస్‌గుప్తా, రవీందర్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు ముమ్మరం

ఎంపీడీఓ బాలశంకర్



మంచాల: బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. 15వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో వేడుకల ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వసతులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏర్పాట్లను తహసీల్దార్ వెంకట ప్రసాద్, ఎంపీఓ ఉమారాణి తదితర అధికారులు పర్యవేక్షిస్తున్నారని ఎంపీడీఓ తెలిపారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధి 21వ డివిజన్‌లో శుక్రవారం సీసీరోడ్డు పనులను మేయర్ చిగురింత పారిజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని డివిజన్ల కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ అనిత, దర్శన్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.



తలకొండపల్లి: జంగారెడ్డిపల్లిలో ఇంటికి స్టిక్కర్ వేస్తున్న ఎన్యుమరేటర్



ఆమనగల్లులో..

స్టిక్కర్ ప్రక్రియ సమాప్తం

- నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే
- సభ్యుల వివరాలు సేకరించనున్న ఎన్యుమరేటర్లు

ఆమనగల్లు/తలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను నేటి నుంచి పూర్తి స్థాయిలో ప్రారంభించనున్నామని తలకొండపల్లి ఎంపీడీఓ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మండల పరిధి జంగారెడ్డి పల్లి, సంఘాయిపల్లి తదితర గ్రామాల్లో ఎంపీడీఓ పర్యటించారు. స్టిక్కర్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన నేపథ్యంలో ఇంటింటికీ స్టిక్కర్లు వేసే కార్యక్రమం ముగిసిందని పేర్కొన్నారు. మండలంలో 107 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి, కుటుంబ వివరాలను సేకరించనున్నారని పేర్కొన్నారు.

ఆమనగల్లులో..

సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు వేశారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో స్టిక్కర్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలీల్, ఫరీద్, రఫి, సలీం, నర్సింహ్మ తదితరులు పరిశీలించారు.

మాలల సమ్మేళనం జయప్రదం చేయండి

ఇబ్రహీంపట్నం: మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాలల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ ఎల్.మారయ్య కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ న్యాయమైన హక్కుల సాధన కోసం మాలలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్‌లో నిర్వహించే సమ్మేళనానికి పట్నం, చెన్నూరు, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, గడ్డ వివేక్, ఆర్ నాగరాజు, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్, చైర్‌పర్సన్ మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు రానున్నారని, మాలలు తరలి రావాలని సూచించారు. సమావేశంలో గాలంకి రాములు, ఈగల రాములు, లక్ష్మయ్య, డాక్టర్ అబ్బయ్య, బాలచందర్, హనుమాన్ల కృష్ణ, అంగత్‌కుమార్, కిషన్, నర్సింహ్మ, యాదయ్య, సత్తయ్యలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మారయ్య

దళారులను నమ్మి మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించాలి
- ఏడీఏ ఆదిలక్ష్మి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ ఆదిలక్ష్మి

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పత్తిని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆదిలక్ష్మి సూచించారు. మండల పరిధి పోలెపల్లి గ్రామం అభిషేక్ కాటన్‌మిల్లులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భగా ఏడీఏ మాట్లాడుతూ ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల పరిధిలో 3 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిల్లో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి లక్ష్మణ్‌రావ్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రారంభించి.. కొనుగోలు మరిచి

- అలంకారప్రాయంగా కొనుగోలు కేంద్రాలు
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం: అలంకారప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మారాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడిచినా.. రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా సెంటర్లను ప్రారంభించిందే కాని.. ఒక్క గింజ కొనలేదని మంచిరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీల లింకు పెట్టడంతో వారు ముందుకు రావడంలేదని, దీంతో కొనుగోలుపై అడుగు ముందుకు పడలేదన్నారు. కరోనా కాలంలో సైతం కేసీఆర్ ప్రభుత్వం.. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దళారులకు, వ్యాపారులకు మేలు చేసేందుకు, రూ.500 బోనస్ ఎగనామం పెట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని అనుమానం వ్యక్తంచేశారు. అందుకే వరిని కొనుగోలు చేయడంలేదని వెల్లడించారు. సోమవారంలోగా ధాన్యం విక్రయించకపోతే.. రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాలను ముట్టడిస్తామని మంచిరెడ్డి హెచ్చరించారు.

నీటి వనరులపై చిన్నచూపు!

- వాగుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం
- కనుమరుగవుతున్న నాలాలు, కాల్వలు
- పట్టించుకోని అధికారులు



పులిందర్ వాగులో పిచ్చి మొక్కులు (ఇన్‌సెట్లో) గుర్రపు డెక్క

తుక్కుగూడ: చిన్న నీటి వనరుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. వాగులు, కుంటలు, తూముల్లో చెత్తాచెదారం పేరకుపోయినా, గుర్రపుడెక్క కమ్మేసినా, నాలాలు, కాల్వలు కనుమరుగయినా ఇరిగేషన్ అధికారులు వాటి పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా వర్షాలు కురిసినప్పుడు వరద నేరుగా చెరువుల్లోకి చేరడం లేదు. వాగులు వంకల్లో వరదనీరు సాఫీగా ముందుకు సాగడం లేదు. ఇదీ తుక్కుగూడ, మంఖాల్, రావిర్యాల వాగులు వంకల దుస్థితి.

వాగును కప్పేసిన గుర్రపుడెక్క

జిల్లాలోనే అతి పెద్ద చెరువు రావిర్యాల చెరువు. ఈ చెరువుకు భాగ్ మంఖాల్ చెరువు నుంచి వరద నీరు మంఖాల్, తుక్కుగూడ, సర్దార్‌నగర్ రెవిన్యూ పరిధి మీదుగా పులిందర్ వాగు ద్వారా నీరు వచ్చి చేరుతోంది. పులిందర్ వాగు చెత్తాచెదారం, గుర్రపు డెక్కతో నిండిపోయింది. వరద వచ్చే మార్గాలు మూసుకుపోయి, కొత్తగా నీరు చేరడం లేదు. నాలుగేళ్లుగా వరుసగా వర్షాలు కురిసి, వరద ప్రవహిస్తున్నా.. నీరు రాని దుస్థితి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, చిన్ననీటి వనరుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుని, వాగుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపచేసి, కాల్వలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదేశాల మేరకు..

చిన్న నీటి వనరుల అభివృద్ధి, మరమ్మతుల బాధ్యత ఇరిగేషన్ శాఖదే. కానీ వాగు, కాల్వల మరమ్మతు గురించి శాఖ ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. సమస్య ఉన్న చోట వారి ఆదేశాల మేరకు పని చేస్తాం.

– గోవింద్, ఇరిగేషన్ ఏఈ, మహేశ్వరం

మధుమేహం వ్యాధితో జాగ్రత్త



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యబృందం తదితరులు

కందుకూరు: ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ముచ్చింతల్ జిమ్స్ హోమియోపతి మెడికల్ కళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యంలో మండల పరిధి నేదునూరులో వైద్య బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులు, ఇతరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధి గుర్తించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డయాబెటిస్ ఉన్న వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, వ్యాధిని అదుపులో ఉంచుకోవడానికి ఏం చేయాలో వివరించారు. వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ర్యాలీ, నాటికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రజ, విరాజిత, పంచాయతీ కార్యదర్శి రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సదర్ ఉత్సవం

కందుకూరు: మండల కేంద్రంలో సదర్ ఉత్సవాన్ని శనివారం నిర్వహిస్తున్నామని యాదవ సంఘం మండల అధ్యక్షుడు పి.పర్వతాలు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు వేడుకలు జరపనున్నామని, యాదవులు భారీగా తరలిరావాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలి

పహాడీషరీఫ్: సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఆదిల్ల మహేశ్ డిమాండ్ చేశారు. మామిడిపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వ అంగీకారంతో పాటు, కోర్టు కూడా అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. తెలంగాణలో వర్గీకరణ జరగకముందే, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తుండడంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి స్పందించి, వెంటనే వర్గీకరణ అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



సరుకులు పంపిణీ చేస్తున్న కేఎల్లార్

జల్‌పల్లి అభివృద్ధికి కృషి

- మున్సిపాలిటీని గ్రేటర్‌లో విలీనం చేయనున్న ప్రభుత్వం!
- మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) అన్నారు. జీహెచ్ఎంసీలో పురపాలికను విలీనం చేసి, అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జల్‌పల్లి కమాన్ వద్ద పార్టీ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో, కేఎల్లార్ పేదలకు ఉచితంగా నిత్యవసరా సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పురపాలికలో చాలా మంది పేదలే ఉన్నారని, ఇలాంటి వారి కోసం సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారని, ప్రతి ఒక్కరు చక్కగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ యాదగిరి, నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, రవికుమార్, నవీన్ కుమార్, ఎక్బాల్ బిన్ ఖలీఫా, భూపాల్ రెడ్డి, అహ్మద్ బామ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

- సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్



అవగాహన కల్పిస్తున్న రత్నాకర్

షాబాద్: కుసుమ పంట సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామాల్లో రైతులకు ఐఎస్ఎఫ్ 764 కుసుమ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుసుమ పంట సాగుకు ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు కుసుమ విత్తే సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, మొక్కలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. నేల ద్వారా సంక్రమించే తెగుళ్ల నివారణ, విత్తనాలను ట్రైకోడెర్మతో విత్తనశుద్ధి చేసే విధానంపై రైతులకు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి, చెన్నయ్య, మల్లేశ్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా అభివృద్ధి శూన్యం

- రోడ్ల పరిస్థితి అధ్వానం
- పట్టించుకోని అధికారులు
- సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్



కనకమామిడి రోడ్డు గుంతలను పరిశీలిస్తున్న శ్రీనివాస్ తదితరులు

మొయినాబాద్ రూరల్: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా గ్రామాల తలరాత మారడం లేదని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. పల్లెల్లో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధి కనకమామిడి, కంచమోనీగూడ, తోల్‌కట్ట, నక్కలపల్లి, ఎత్‌మార్‌పల్లి గ్రామాల రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కనకమామిడి నుంచి కంచమోనీగూడ, చాకలిగూడ, వెంకటాపూర్ గ్రామాల రహదారి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. సజ్జన్‌పల్లి, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి గ్రామాల రోడ్లు అధ్వానంగా మారాయని, రోడ్లు గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణగౌడ్, కె.రత్నం, బోనాల ప్రభాకర్, వెంకటయ్య, నర్సింహులుగౌడ్, విఠలయ్య, రాములు, రవీందర్ రెడ్డి, సుగుణాకర్‌రావు, రాజు పాల్గొన్నారు.



కడ్తాల్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తలకొండపల్లిలో..

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. శుక్రవారం సీఎం పుట్టిన రోజును పురస్కరించుకుని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు పరిధి ప్రాంతాల్లో కేక్‌కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణనకు శ్రీకారం చుట్టిన బడుగుల ఆశాకిరణం రేవంత్ అని కొనియాడారు.

–సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడ్గులలో..



తుర్కయంజాల్‌లో..